18వ వసంతంలోకి ...

సూర్య
www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

31 జనవరి 2025 | శుక్రవారం | పేజీలు : 8

## కేరళ గవర్నర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



కొడంగల్, జనవరి 30 (మేజర్ న్యూస్) : కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లెకర్‌కు వికారాబాద్ జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. గురువారం హైదరాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్నాటక రాష్ట్రానికి వెళ్తున్న గవర్నర్ రాజేంద్ర అర్లెకర్ స్థానిక కడా కార్యాలయానికి చేరుకోవడంతో కలెక్టర్ ప్రతీక్‌జైన్ పూల మొక్కలు, బొకేలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కడా కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ ఉన్నారు. అనంతరం గవర్నర్ రోడ్డు మార్గంలో కర్నాటక రాష్ట్రానికి బయలుదేరి వెళ్లారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనా విద్య

### ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 30) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మేడ్చల్ జిలా, పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలో బుధవారం రాత్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ కృత నిశ్చయంతో ఉందని, దానికి తగిన విధంగా చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. పోటీ ప్రపంచంలో రాణించడానికి పాఠశాల దశ నుండే విద్యార్థులలో ప్రపంచ స్థాయి నైపుణ్యతలను పెంపొందించే విధంగా పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణలో ముందుకు సాగుతుందని అన్నారు. జీవితంలో అన్నింటికంటే ఉత్తమమైనది విద్య అని, విద్యతోనే వికాసం సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళల్లో రాణించాలన్నారు. విద్యతోనే అని రంగాల్లో దూసుకెళ్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో గొప్పవాళ్లయ్యారని గుర్తుచేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సహితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిగతా 3లో

### విద్యార్థులకు మెనూ ప్రకారం

## భోజనం అందించాలి

- కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కేజీబీవీలో బియ్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, జనవరి 30 (మేజర్‌న్యూస్): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. గురువారం కొడంగల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట గది, మూత్రశాలలు, స్టోర్ రూంలోని బియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినిల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు ఉండాలని, లైట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారిణి స్రవంతికి సూచించారు. బియ్యం సరఫరాలో నాణ్యత లోపిస్తే తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. భోజనం నాణ్యత, సదుపాయాల గురించి కలెక్టర్ విద్యార్థులతో అడిగి తెలుసుకన్నారు. కలెక్టర్ వెంబడి కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాలు అమ్మిన తయారుచేసిన కఠిన చర్యలు



- జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి
- పరిగి పట్టణంలో కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 30): జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహారపదార్థాలు అమ్మిన,తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్ మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్ పైన దాడులు నిర్వహించి 80 కేజీల అల్లం వెల్లులి పేస్ట్ పట్టుకొని సీజ్ చేసి, పరిగి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయించారు.



## ప్రణాళికాబద్ధతతో చదవాలి

- ఏ చిన్న ఉద్యోగానికైనా గట్టి పునాది పదవ తరగతి
- విద్యార్థులు బాగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలి
- 10 జీపీఏ సాధనకు కృషి చేయాలి
- సీబీఐ మాజీ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) : పదవ తరగతిలో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత మాత్రమే కాకుండా 10 జీపీఏ సాధించేలా కష్ట పడి చదవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఏ చిన్న ఉద్యోగానికైనా గట్టి పునాది ఈ పదవ తరగతి మాత్రమేనన్నారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా అర్థం చేసుకొని చదివాలన్నారు. గణితం, ఆం గ్లం లాంటి సబ్జెక్టులపై గట్టి పట్టు సాధించాలని, గణితంపై పిల్లలకు మంచి మంచి ఉదాహరణలతో మిగతా 3లో

# రియల్.. ఢమాల్ !

- తగ్గిన రియల్ ఎస్టేట్ వ్యాపారం
- కోట్లు వెచ్చించి వెంచర్లు చేసినా ప్లాట్లు కొనేవారు కరవు
- రిజిస్ట్రేషన్ కార్యాలయం వెలవెల
- తగ్గిన ప్రభుత్వ ఆదాయం
- హైడ్రా ఎఫెక్ట్ ఇందుకు కారణమా ?

రియల్ బూమ్ లేక రియల్టర్లు ఆందోళన చెందుతున్నారు. కొన్నేళ్ల క్రితం ఓ వెలుగు వెలిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు ప్లాట్లు కొనేవారు లేక దివాలా తీసినట్టయింది. కొన్నేళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లక్షలాది రూపాయలు సంపాదించుకున్న వారు ఇప్పుడు కూర్చుని ఖర్చు పెట్టుకోవలసి వస్తుందని మదనపడుతున్నారు. తక్కువ ధరకు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వ్యవసాయేతర భూములుగా మార్చేసి ప్లాట్లు చేసి గజానికింత అని ధర నిర్ణయించి బ్రోకర్లతో సాగే వ్యాపారం కాస్తా డీలా పడిపోయింది. మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) మిగతా 3లో



# బాధిత కుటుంబాలకు అండగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు

● చౌడాపూర్ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ సతీష్ బాబు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాలను గ్రామాలలో మహిళ సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సతీష్ బాబు సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సతీష్ బాబు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రకారం ప్రతి సంవత్సరం రూ. 20 బీమా చెల్లించి తమ బ్యాంకులో ఖాతాదారులు సంబంధిత పత్రాలపై సంతకం చేసి ఆటో రెన్యువల్ ఆప్షన్ ఎంచుకుంటే ప్రతి వ్యక్తి తన కుటుంబానికి బీమా భరోసా ఇవ్వడం అదేవిధంగా ప్రభుత్వ బీమా పథకాలను వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ సతీష్ బాబు లబ్ధిదారులకు సూచించారు. ఇటీవల మరణించిన మూడవత్ అంబ్రియా హీర్లవాగు తండ గ్రామపంచాయతీ పరిధిలోని పాచావు కుంట తండాకు చెందిన అంబ్రియా ప్రధానమంత్రి బీమా యోజన పథకంలో భాగంగా బీమాకు అర్హురాలు కావడంతో ప్రధానమంత్రి బీమా కింద జమైన రూ.2 లక్షల ను నామిని అయిన మూడవత్ మంగాబాయ్ కి బ్యాంకు మేనేజర్ ఏపీఎం చేతుల మీదగా బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్,బ్యాంకు సిబ్బంది,ఏపీఎం శ్రీనివాసు,సిసిలు,విఓఏలు పాల్గొన్నారు.

# హక్కులున్నాయనీ ఇతరుల హక్కులకు భంగం కల్గించ కూడదు : యస్.ఐ సురేశ్

మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి30): పౌరహక్కులన్నాయనీ ఇతరుల హక్కులకు భంగం కల్గించ కూడదనీ హక్కులతో పాటు భాద్యతలుకూడా ఉంటాయనీ మర్పల్లియస్.ఐ సరేశ్,వార్డెన్ తుల్జారాంగౌడ్,ఆర్,ఐ మాధవరెడ్డిలు పేర్కోన్నారు. మర్పల్లి మండలంలోని కొత్లాపూర్ గ్రామ ంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగాప్రజలకు హక్కులు భాద్యతలపై గురువారం నాడు అవగహాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులున్నాయనీ ఇతరుల హక్కులకుభంగం కల్పించకుండా వ్యవరించాలనీ వారు సూచించారు.గ్రామాలలో నేటికి కొందరు కులమతాలను అనుసరిస్తూన్నా రనీ అందరు గ్రామ పౌరులు కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలసీ జీవించాలనీ వారు తెలిపారు.ప్రేమతో అందరు చకలిసి మెలసీ సంఘంలో జీవిస్తే ఆరోగ్యా లతో పాటు ప్రేమ భావాలు పెంపొందుతాయనీ వారు తెలిపారు.విద్యనే అన్నింటికి మూలమనీ విద్య లేక పోతే వింత జీవితాలను అనుభవించాల్సి



వస్తుందనీ తమ పిల్లలనుపై చదువులు చదివించాలనీ ప్రభూత్వం మనకెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందనీ త వాటిని సద్వినియేగం చేసుకోవాలనీ వారు తెలిపారుఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కార మార్గం సైతం చూపుతామనీ వారుతెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్,ఆవావర్కర్లు,గ్రామపెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# మహాత్మా కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు..!

● కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు పూర్తి
● కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ వర్ధంతి సాక్షిగా బిఆర్ఎస్ నాయకుల నిరసన
● గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారు
● 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పెద్ద ఎత్తున దోమ బిఆర్ఎస్ నాయకుల నినాదాలు




దోమ,మేజర్‌న్యూస్ (జనవరి 30)ః మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని మాజీ పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దోమ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి నీవాళ్ళు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు అయిన సందర్భంగా అధిష్టానం రూపొందించిన 420 హామీలు అంటూ ఒక బుక్ లెట్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి,దిర్సంపల్లి మాజీ ఎంపిటిసి నావజ్ రెడ్డి, నాయకులు హనుమంతునాయక్, హైమద్ పటేల్, కమ్మర్, దప్పుశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,దప్పు రమేష్, మైనొద్దీన్,భగవంత్ రెడ్డి, గోపాల్ గౌడ్, నవీన్, శ్రవణ్ కుమార్ రెడ్డి,శివప్రసాద్ ,నవీన్, శేఖర్, గున్ను, శివ కుమార్, తిరుమలేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి...

● అధికారులు, ప్రజాప్రతినిధులు
● గ్రామాల్లో అవగాహన సదస్సులు

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 30)ఃపౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ మండలం వీరిశెట్టిపల్లి గ్రామాల్లో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు.అధికారులు గోవిందు, తహసీల్దార్ తారాసి ంగ్, పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించా రు. మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం మానవ హక్కుల దినోత్సవం నిర్వహించు కుంటున్నామని తెలిపారు. మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కుగా ఉంటాయని స్పష్టం చేశారు.చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు.

# వాహనాలు అజాగ్రత్తతో నడిపి మీ ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు

● ఎస్ఐ రవి గౌడ్




దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 30)ః జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల ప్రకారం 33వ రోడ్డు భద్రత వారోత్సవాలను గోకపాస్లాబాద్ గ్రామం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ రవి గౌడ్ మాట్లాడుతూ వేగంతో వాహనాలు నడిపి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు అన్నారు. బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలలి ఫోర్ విల్లర్ వాహనదారులు సిట్ బెల్ట్ ధరించాలి అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్ యాక్సిడెంట్లకు గురి కావద్దని తెలిపారు. పోలీస్ యొక్క నియమ నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై రవి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ రవి గౌడ్ పిఎస్ఐ అఖిల్.హెడ్ కానిస్టేబుల్ దేవదాసు పోలీస్ సిబ్బంది శ్రీశైలం గౌడ్ పి నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన గాంధీ వారసుల గారడి పాలన

● బంట్వారంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



బంట్వారం, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ గారి పిలుపుమేరకు, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాను సారం బంట్వారం మండల కేంద్రంలో, 6 గ్యారంటీల గారడీ మేనిఫెస్టో 420 హామీలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరుపై మహాత్మగాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందమిాది శివకుమార్, ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్, వార్డ్ నెంబర్ పిల్లి కళ్ళ అశోక్ కుమార్, బి శ్రీనివాస్, మబ్బు రాజు, సీనియర్ నాయకులు మాణ్యయ్య, చిరంజీవి, ఎర్ర అనంతి, నగేష్, నర్సిములు, ప్రకాష్, అశోక్, జి.నరేష్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక




చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా పెంటల నర్సింలు, ఉపాధ్యక్షుడిగా కురుమేష్,ప్రధాన కార్యదర్శిగా పెంటల బాలయ్యను గ్రామ కమిటీ సభ్యుల మరియు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పంతులు చెన్నయ్య పెంటల చెన్నయ్య పండుగ నర్సింలు,మహేష్,వినోద్,చెన్నయ్య, జోగు శ్రీనయ్య,కృష్ణయ్య, పెంటయ్య, నర్సింలు, మందిపాల్ డిజె కుమార్, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్,గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్.. ఢమాల్ !

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) : ఒకనాడు రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగేది. మండల కేంద్రాలలోని పురపాలక సంఘం పరిధిలో, పట్టణాలలో, గ్రామాలలో


Government of Telangana
Registration And Stamps Department

ఎక్కడ చూసినా వెంచర్లు చేసి ఆకర్షణీయమైన బ్రోచర్లు విడుదల చేసి ఆట్టహాసంగా ప్రచారాలు చేస్తూ ప్లాట్ల కొనుగోలు ప్రక్రియ నిత్యం జరుగుతుండేది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లకు పడగెత్తిన వారు ఉన్నారు. వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వ్యవసాయేతర భూములుగా కన్వర్షన్ చేసి ప్లాట్లు చేసి ధర నిర్ణయించి బ్రోకర్లను నియమించుకొని వ్యాపారము జోరుగా సాగించేవారు. ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారం ముచ్చట్లే వినిపించేవి. రియల్ ఎస్టేట్ వ్యాపారం పై బ్రోకర్లు వేల మంది జీవనం సాగించేవారు. అమ్మకం, కొనుగోలుదారుల మధ్యన మధ్యవర్తిత్వం చేస్తూ కొనుగోలు చేసే వారికి అక్కడ విషయాలు చక్కగా వివరించి ప్లాట్లు కొనే విధంగా నచ్చ చెప్పేవారు. ఇలా వ్యాపారం చక్కగా నడుస్తున్న క్రమంలో... రాష్ట్రంలో ఒక్కసారిగా హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా ఢమాల్ అయింది. కోట్లు వెచ్చించి కొనుగోలు చేసి వెంచర్లుగా తయారు చేసిన కొనుగోలు చేసేవారు లేక రియల్ ఎస్టేట్ యజమానులు దివాలా తీస్తున్నారు. తెచ్చిన డబ్బులకు మిత్తీలు కట్టలేక ఇబ్బందుల పాలవుతున్నారు. కొనేవారు లేకపోవడంతో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పనులు లేక ఖాళీగా తిరుగుతున్నారు. క్రయవిక్రయాలు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే వారు లేకుండాపోయారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. మరో వైపు ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండిపడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం పై ఆధారపడి పని చేస్తున్న వేలాదిమంది వీధిన పడ్డారు. రియల్ వ్యాపారం దెబ్బ కొన్ని రంగాలపై దెబ్బ పడింది. స్టీల్ వ్యాపారం, సిమెంట్, ప్లైవుడ్ దుకాణాల్లోనూ గతంలో ఉన్నంత సందడి లేకుండా పోయింది. ఇక తాపీలకు కూడా పనులు కరవ-య్యాయి. రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతల కారణంగా ఆయా ప్రాంతాల్లో ప్లాట్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. అయినా కొనుగోలు జరగడం లేదు. వ్యాపారం సరిగా సాగక రియల్ ఎస్టేట్ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.

# ప్రణాళికాబద్ధతతో చదవాలి

మొదటిపేజీ తరువాయి... ఉత్తేజపరిచారు. విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని, పదవ తరగతి సిలబస్ చదివి, బీటెక్ పరీక్ష రాయడం లేదన్న విషయాన్ని గుర్తించాలని సీబీఐ మాజీ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని శివసాయి ఫంక్షన్ హాల్లో మార్చి 21 నుంచి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం మేడ్చల్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ హాజరైన సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు కొన్ని చిట్కాలు పాటిస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి మార్కులు సాధించవచ్చన్నారు. కొత్త పెన్నులతో కాకుండా కొంత కాలం వాడిన పెన్నునే వాడాలన్నారు. పరీక్ష పేపరును ఒకటికి, రెండు సార్లు చదివి, సులభతరం, కష్టతరంగా ఉన్న ప్రశ్నలు గుర్తించాలన్నారు. ఆ తర్వాత సులభతరంగా ప్రశ్నల జవాబులు రాయడంతో పరీక్షను ప్రారంభించాలని సూచించారు. పరీక్ష రాసి వచ్చిన తర్వాత దానిపై చర్చ పెట్టకుండా మరో పరీక్షకు సిద్ధం కావాలన్నారు. ప్రతి విద్యార్థికి మూడు లక్ష్యాలు ఉండాలని ఆయన తెలిపారు. 1. తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని 2. ఏ పాఠశాలలో చదివామో ఆ పాఠశాలకు ముఖ్య అతిథిగా రావాలని 3. మీ సంతకం ఆటోగ్రాఫ్గా మారే దిశగా విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు ఇటీవలి కాలంలో డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తు పాడు చేసుకుం



టున్నారని, అలాంటి ప్రలోభాలకు గురి కావొద్దని సూచించారు. పరీక్షా సమయంలో సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ల వల్ల ఏకాగ్రతను దెబ్బతీస్తాయని తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటానని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఏకాగ్రత పెంచుకోవడానికి ప్రతి రోజు 21 గుంజీలు తీయాలని, 1 నుంచి 100 వరకు కాకుండా 100 నుంచి 1 వరకు లెక్కిస్తే కుడి వైపు మెదడు యాక్టివేట్ అవుతుందని, తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రంగాచారి, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి రమేశ్, జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, నాయకులు మంజులప్రకాశ్, స్వామిదాస్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనా విద్య

మొదటిపేజీ తరువాయి... చదువుకొని సివిల్స్ రాసి ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిత్వం నేర్పించాలని ఉపాధ్యాయులకు కోరారు. ఈ మేరకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, యశస్వినీరెడ్డి, మకన్‌సింగ్ ఠాకూర్, డీఈవో విజయకుమారి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాఘమాస విశిష్టత

- ప్రారంభమైన మాఘ మాసం
- మాఘ స్నానం శ్రేష్టమైనది
- దాన ధర్మాలకు విశేషమైనది
- వివాహాది శుభకార్యాలకు అనుకూలమైన మాసం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) : హిందూ సంప్రదాయాల్లో ప్రతి నెల కూడా పవిత్రమైంది. ప్రతి మాసానికి ఓ విశిష్టత ఉంది. చాంద్రమానం ప్రకారం పదకొండవ మాసమైన వ రా ఎ ౦ వ రా న ౦ ప్రారంభమవుతుంది. కార్తీక మాసంలో దీపానికి ఎంత ప్రాముఖ్యం ఉంటుందో మాఘమాసంలో స్నానానికి అంత ప్రాముఖ్యం ఉంటుంది. ఈ నెలలో పరమేశ్వరుడు లింగ రూపం ధరించాడని పౌరాణిక గాథ. అంతేకాకుండా, చదువుల తల్లి సరస్వతి జన్మించినది కూడా వసంత పంచమి అయిన మాఘ మాసంలోనని నమ్ముతారు. సూర్యభగవానుడు తన రథంపై సంచారానికి బయలుదేరుతాడని కూడా విశ్వసిస్తారు. మాఘ మాసం పుణ్యస్నానాలకు పెట్టింది పేరు. ఈ మాసంలో మకర లగ్నంలో సూర్యభగవానుడు ఉండే సమయంలో చేసే స్నానాలకు విశిష్టత ఉంది. ఈ జలమంతా హరి పరిపూర్ణుడై ఉంటాడని, ఆ విధంగా విష్ణుమూర్తి దయకు పాత్రులవుతామని చెబుతారు. ఈ మాసమంతా తెల్లవారుజామున లేచి స్నానం ఆచరించడమనేది



నిత్య కృత్యమంటారు. మాఘ శుక్ల త్రయోదశి నుంచీ మూడు రోజులు మాఘీ అంటారు.. కనీసము ఆ మూడు రోజులయినా నదీ/సముద్ర స్నానము చేయాలి.

**మాఘ స్నానమునము ప్రత్యేకత :**

స్నానం చేయకుండా అగ్ని దగ్గర కూర్చోరాదు. స్నానం చేయకుండా అగ్ని సేవనము తగదు. హోమం కొరకు వహ్నిని సేవించాలేకానీ శీతము కొరకు చేయరాదు. ప్రతి రోజు చక్కెరతో కూడిన నువ్వులను దానము చేయాలి. మూడు భాగములు నువ్వులు, ఒక భాగము చక్కెర ఉండాలి. వ్రతముందున్నవాడు నెల మొత్తము అభ్యంగన స్నానము లేకుండా గడపాలి. వహ్నిహోమము చేసి ఏకాశనుడు కావాలి. భూశయ్య, బ్రహ్మచర్యము వీని యందు శక్తుడైనవాడు స్నానం చేయాలి.

అశక్తుడు అంతట స్వేచ్ఛగా ఉండొచ్చు. అలాగే తిలల స్నానము, తిలలు (నువ్వులు) వంటికి రాసుకోవడము, తిల హోమము, తిలతర్పణము, తిలభోజనము, తిలదానము. ఈ ఆరు రకాల తిలలు పాప నాశకములు. స్నానము తర్వాత కట్టెవలె మౌనంగా ఉండి నమస్కరించి పురుషోత్తముని పూజించాలి.

**దానములు ప్రధాన్యత :**

నూనె, ఉసిరికాయలు వీటిని ప్రతిరోజు తీర్థమందు ఇవ్వాలి. బ్రాహ్మణుల సేవ కొరకు అగ్నిని ప్రజ్వలింపజేయాలి. భోజనాలు తృప్తి వరకూ ఏర్పాటు చేయాలి. వస్త్రాలు భూషణములతో అలంకరించి ద్విజ దంపతులను భుజించాలి. కంబలము జింక చర్మము, రత్నములు, వివిధ వస్త్రాలు రవికలు, కప్పు కొనుటకు వస్త్రాలు ఇవ్వాలి. చెప్పులు గుల్మ మోచకములు మరియు పాపమోచకములు కాబట్టి వానిని ఇవ్వాలి. శక్తి కొద్దీ అన్నదానము చేయాలి.

వేదవిద్వాంసునకు గుంజెత్తు అయినా బంగారమివ్వాలి. మాఘమాసాంత మందు షడ్రస భోజనమాచరించాలి. నిజానికి ప్రాతః స్నానము పుష్య మాస శుక్ల పక్ష ఏకాదశిన మొదలు పెట్టి మాఘ శుక్ల ద్వాదశిన గానీ, పౌర్ణమి యందు గానీ సమాప్తి చేయాలి. రోజు భూమిపై పరుండాలి (మంచము వదలి) నెలరోజులు మితాహారుడై, లేదా నిరాహారుడై త్రికాలములయందు స్నానము చేసి, భోగములను వదలి, జితేంద్రియుడై త్రికాలాలలోను విష్ణువును అర్చించాలి. ప్రతి రోజు సూర్యార్ఘ్యమివ్వాలి.

# తూము కుంట మున్సిపాలిటీలో ఘనంగా జాతిపిత గాంధీ వర్ధంతి




జాతిపిత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 30): జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, పట్నం నర్సింహారెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ వర్ధంతిని మరిచిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీచిత్రపటానికి అవమానం

చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 30): జాతిపిత గాంధీ తాతను మరిచిపోయిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన వర్ధంతి చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఎవరు ఆయనను గుర్తు చేసుకోలేదు. ప్రతిపక్షపార్టీ నాయకులు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు వినతి పత్రాలు అందించి నివాళులర్పించి నిరసనలు తెలిపుతున్న మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం గాంధీ వర్ధంతిని ఎక్కడ చేయలేదు. మండలపార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం నాడు జెండాకోసం పూల మాల వేసి కుర్చీలో పెట్టిన చిత్రపటాన్ని అలాగే వదిలేశారు. కనీసం ఆయన వర్ధంతి రోజున అయినా కూడా వర్ధంతి చేయకపోవటం విడ్డురంగా ఉందని చర్చించుకున్నారు. అధికార పార్టీ నాయకులు, మండలకేంద్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ గాంధీ వర్ధంతి ఉందనే విషయాన్నే మరిచిపోయారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మండలకేంద్రంలో పర్యటించిన సమయంలో మండల నాయకులు అంతా ఆయనతో పాటు కలిసి ఉన్నారు. ఎవరు కూడా గాంధీ వర్ధంతిని చేయాలనే ఆలోచన కూడా చేయకపోవటం విడ్డురంగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఎవరు కూడా గాంధీ వర్ధంతిని చేయకపోవటం శోచనీయమని చర్చించుకున్నారు.



చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ ఫోటో

# మేడ్చల్ జిల్లాలో పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, తాగునీటి సమస్యలపై స్పెషల్ డ్రైవ్

● ఫిబ్రవరి 1 నుంచి సమగ్ర కార్యాచరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 30): మేడ్చల్ జిల్లాలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్లు, వేసవి తాగునీటి సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ ఇన్‌చార్జి అధికారి సాంబశివరావు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, మిషన్ భగీరథ అధికారులు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**వేసవి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు :**

ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు గ్రామాల్లో నీటి వనరులపై సమగ్ర సర్వే.తాగునీటి లేమిని నివారించేందుకు బావులు, బోర్లు, చేతి పంపుల పునరుద్ధరణ.నీటి లీకేజీలను గుర్తించి తక్షణ మరమ్మతులకు ఆదేశాలు.రూరల్ వాటర్ సప్లై, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ శాఖలు రోజువారీ నీటి సరఫరా పర్యవేక్షణ.

**పన్నుల వసూళ్లలో వేగం- లక్ష్యం రూ.10.70 కోట్లు :**

ఇప్పటివరకు రూ.6.17 కోట్లు (60 శాతం) వసూలు కాగా, మిగిలిన రూ.4 కోట్లను ఫిబ్రవరి 15లోపు వసూలు చేయాలని సూచన.పన్ను వసూళ్లు తక్కువగా ఉన్న గ్రామాలపై కఠిన చర్యలు.వసూలైన పన్నులను వెంటనే ట్రెజరీలో జమ చేయాలని అధికారులకు ఆదేశాలు.సాంబశివరావు మాట్లాడుతూ.. పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి. ఇప్పటివరకు 60% వసూలు కాగా, మిగిలిన మొత్తాన్ని ఫిబ్రవరి 15లోపు వసూలు చేయాలి. కొన్ని గ్రామాల్లో వసూళ్లు చాలా తక్కువగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు సమయానికి చెల్లించేందుకు వసూళ్లు అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు.

**గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ – శానిటేషన్ డ్రైవ్:**

గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి, తడి–పొడి చెత్తను వేరు చేసే విధానం.చెత్తను వర్మీ కంపోస్ట్ చేసి నర్సరీలకు సహకారం.గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణను పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా వేగవంతం.ఈ సమీక్ష సమావేశంలో గ్రిడ్ డీఈ మహేందర్, మిషన్ భగీరథ డీఈ విజయ శ్రీ, ఏఈఈలు స్వాతి, సమీర్, శ్రీదేవి, వసుధ, అభిషేక్, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చెయ్యటంలో విఫలం

● బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 30): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చెయ్యటంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న కూడా ప్రజలకి ఇచ్చిన 420 హామీలను అమలు చెయ్యటంలో విఫలం అయిందని,వాటిని వెంటనే అమలు చేసేందుకు ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఓ మహాత్మా మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్న సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్,మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలను అమలు చేయాలి

● గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



మజీద్ పూర్ గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న మధుకర్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 30): కాంగ్రెస్ పార్టీది గాంధీ పాలన కాదని, ప్రజలు రైతులపై గాడ్సే దాడిగా ఉందని రైతులకు రుణ విముక్తి చేస్తానని చెప్పిన రేవంత్ నేడు రైతాంగాన్ని బందీలుగా చేస్తున్నాడని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా మూడు చింతల పల్లి మండల కేంద్రంలో, శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామం లో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాబట్టి నేటికీ ఒక్కటంటే ఒక్క హామీని పూర్తిస్థాయిలో అందించలేకపోయిందని అన్నారు. 420 హామీలతో కాంగ్రెస్ జూట మాటలతో సరిపెట్టుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రధాన ప్రత్యక్ష పార్టీ తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనిత లాలయ్య, మాజీ ఎంపీపీ ఎల్లుబాయి బాబు, బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, యూత్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి లు సతీష్ రెడ్డి, అనీల్ రెడ్డి, మాజీ సర్పంచులు జాం రవి, కుమార్ యాదవ్, మోహన్ రెడ్డి,భాస్కర్, ఇస్తారి, కాసుల బాల్ రాజ్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న తిరుపతిరెడ్డి, నాయకులు

బొంరాస్‌పేట్, జనవరి 30 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి గురువారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కొడంగల్ నియోజకవర్గం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందనుందన్నారు. అభివృద్ధి పనులకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం తుంకిమెట్లలో ఇటీవలే కాంగ్రెస్ నాయకుడు హనీఫ్ తల్లి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, మల్లికార్జున్, మైపాల్, నర్సిములునాయు డు, బాల్‌రాజ్‌గౌడ్, కుమ్మరి కిష్టప్ప, మల్లేశ్, ప్రకాశ్‌గౌడ్, అంజిలయ్య, దేశ్యానాయక్, ఎంపీడీవోలు వెంకన్‌గౌడ్, మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం



ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, జనవరి 30 (మేజర్‌న్యూస్): దుద్యాల ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. బొంరాస్‌పేట్ ఎంపీవో మహేశ్‌కుమార్ ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు అధికారులతో కలిసి తిరుపతిరెడ్డి కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లప్ప, ఖాజమీయ, ఎంపీడీవో వెంకన్‌గౌడ్, తహసీల్దార్ కిషన్‌నాయక్, ఏవో హిమబిందు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా గాంధీ వర్ధంతి




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 30):

ఘట్‌కేసర్‌లో గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ శ్రేణులు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, నాయకులు కొంతం అంజిరెడ్డి, కందకట్ల మాధవరె డ్డి, ఉల్లి అంజనేయులు, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో గాంధీ వర్ధంతి కార్యక్రమం

● మేడ్చల్ జిల్లా అధికారుల ఘన నివాళి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 30):
మహాత్మా గాంధీ వర్ధంతి, అమర వీరుల స్మారక దినోత్సవాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో హరిప్రియ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం అందించేందుకు ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి. అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని హరిప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్, డీఆర్డీఏ అధికారి సాంబ శివరావు, ఏవో రామ్మోహన్ రావు, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని గాంధీ సిద్ధాంతాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు తమ కాలేజ్‌లను ఇవ్వలేం...

● టిపిజెఎంఎ జిల్లా కమిటీ ● టిపిజెఎంఎ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నోడల్ అధికారికి వినతి



నోడల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న టిపిజెఎంఎ జిల్లా కమిటీ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 30):తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టిపిజెఎంఎ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని తమ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఇవ్వడం లేదని టిపిజెఎంఎ జిల్లా కమిటీ గురు వారం జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. టిపిజెఎంఎ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్,జిల్లా నాయకులు సీనియర్ కరస్పాండెంట్‌లు కే.జయదేవ్, పి.కృష్ణారెడ్డి, ఎమ్.బస్వరాజ్, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ ల బృందం జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలల పక్షాన జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తమకు గత నాలుగు సంవత్సరాలు గా స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్‌మెంట్ రావడం లేదని,తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని,తాము సిసి కెమెరాలు తదితర ఏర్పాట్లు చేయలేమని, తమ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఇవ్వలేమని వారు తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయకుంటే ప్రాక్టికల్ పరీక్షా కేంద్రం గా ఇవ్వమని బోర్డ్ సెక్రటరీ ఆదేశించారని,వారి ఆదేశానుసారమే తమ పరిస్థితుల దృష్ట్యా తమ కళాశాలలను ప్రాక్టికల్, థీయారీ పరీక్షలకు కేంద్రాలుగా ఇవ్వడం లేదని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఇవ్వకూడదని తమ సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని వారు తెలిపారు. బోర్డ్ సెక్రటరీ ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు పలు రకాలుగా ఇబ్బందిపడుతున్నా యన్నారు. నాల్గు దశాబ్దాలుగా వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి,వేలాది మందికి విద్యా సేవా చేసిన తమ కళాశాలలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ పట్టభద్రులు ఏర్పాటు చేసుకున్న ఈ బడ్జెట్ కళాశాలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ కళాశాలకు రెడ్ కార్పెట్ వేస్తున్న బోర్డ్ సెక్రటరీ, సంబంధిత ఉన్నతాధికారుల నిర్ణయాలను ప్రభుత్వ పెద్దలు సమీక్షించు కోవాలని వారు కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల ను,చిన్న బడ్జెట్ విద్యా సంస్థలను పరిరక్షిస్తూ, కార్పొరేట్ విద్యా సంస్థలను కట్టడి చేసినప్పుడే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మెరుగు పడుతుందని వారు స్పష్టం చేశారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## కార్యక్రమం విజయవంతం చేయాలి...

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



గోడపత్రిక విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 30):ఫిబ్రవరి 1న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, వివిధ యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడపుర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కె.బి రాజు, మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్, శంకర్ నాయక్, చౌడపూర్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, మండల నాయకులు మఠం రాజశేఖర్, మొగులయ్య, గుండుమల్ల నర్సింహులు, మేగ్య నాయక్, రాజు నాయక్, తుల్జా నాయక్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుదారులతో

# మర్యాదపూర్వకంగా మెలగాలి...

● కోట్‌పల్లి స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కి పూల బోకే ఇచ్చి స్వాగతం పలుకుతున్న స్థానిక ఎస్సై గఫర్.

కోట్‌పల్లి,మేజర్ న్యూస్ (జనవరి 30):కోటపల్లి పోలీస్ స్టేషన్ గురువారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి సందర్శించారు. సాధారణ తనిఖీ ల్లో భాగంగా కోటపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చిన జిల్లా ఎస్పీ ని స్థానిక ఎస్సై గఫర్ పూల బోకే ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలపై ఎస్సై తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఫిర్యాదులను పరిశీలించి వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల వివరాలు నమోదు చేసుకోవాలని స్థానిక ఎస్సై కీ తెలిపారు. రౌడీ షీటర్లు, అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ సిఐ రఘు రాములు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 30): మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ మాజీ సర్పంచ్ శిరీష రమేష్.సోమయ్య భీములు మదరప్ప. ఆశప్ప.మల్కాప్ప. గోపాల్ భీమ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం...



విరాళామందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 30):ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని చేల్లాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయా ఆలయ నిర్మాణానికి రూ. 11వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూర్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి రహిత దేశంగా నిర్మించాలి....

● కేజీబీవి ప్రత్యేక అధికారిని దేవి కిషన్



మాట్లాడుతున్న దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 30):కుష్టివ్యాధి రహిత దేశంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేజీబీవి ప్రత్యేక అధికారిని దేవీ కిషన్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ విద్యార్థులకు కుష్టువ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కుష్టువ్యాధి పట్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. కుష్టువ్యాధి నియంత్రణకు మాత్రలు అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పదవీ విరమణ



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 30)ః మండలం కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణ అని మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. యాలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న జీవ శాస్రం ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా యాలాల బషీరాబాద్ ఎంఈఓగా పదవి విరమణ మహోత్సవం పొందుతున్న ఎంఈఓ సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ సర్వసాధారణమని శేష జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. కోస్గి మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో జన్మించి తాండూర్ నియోజకవర్గంలో గణిత ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 35 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి యాలాల మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్,జిల్లా కోఆప్షన్ సంఘం మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా,పేరి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగలకు సేవలే గుర్తింపునిస్తాయి ఉపాధ్యాయులుగా ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందిన సేవలే గుర్తింపు అన్నారు. ఎంపిడిఒ పుష్పలీల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి,పూలమాలతో శాలువతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడిగా అందించిన సేవలు మరువలేనివని పనిచేసి పదవి విరమణ పొందిన పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి
- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన

కొడంగల్, జనవరి 30 (మేజర్ న్యూస్): అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం కొడంగల్‌లో ఇందిరమ్మ నమూనా ఇల్లు, అంబేడ్కర్ చౌరస్తా విస్తరణ, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు అదనపు భవన నిర్మాణ పనులకు కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ రంగాల్లో వెనకబాటుకు గురైన కొడంగల్ నియోజకవర్గం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధితో పాటు కొడంగల్‌ను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి,



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడగంల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ అంభయ్య గౌడ్ టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, పీఏసీఎస్ చైర్మన్‌లు కటకం శివకుమార్‌గుప్త, జయక్రిష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్, నయీమ్, దాము, సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఆనంద్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఆసిఫ్‌ఖాన్, దస్తప్ప, ఎస్ఎం.గౌసన్, అశ్వాఖ్, జీ.రాము, క్రిష్ణంరాజు, రమేశ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# తూము కుంటలో సంపంగి నేచురల్ స్టోర్ ప్రారంభం



సంపంగి నేచురల్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ డాక్టర్ రమేష్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 30)ః ఆర్గానిక్ పద్ధతిలో పండించిన ప్రొడక్ట్ నే సంపంగి నాచురల్ ద్వారా అమ్మకాలు చేయడం జరుగుతుందని సంపంగి గ్రూప్ ఆఫ్ చైర్మన్ డా.రమేష్ సంపంగి అన్నారు. శుక్రవారం తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని మందాయిపల్లిలో సంపంగి నాచురల్ స్టోర్ ను సంపంగి గ్రూప్ ఆఫ్ చైర్మన్ డా.రమేష్ సంపంగి ప్రారంభించారు. మా వద్ద 100 శాతం ఆర్గానిక్ పద్ధతిలో అందించిన పంటను రీటైల్ మార్కెట్ ద్వారా మార్కెట్ లోకి రావడం జరుగుతుందని తెలిపారు. సంపంగి నాచురల్ డాట్ కాం ద్వారా ఆన్ లైన్ లో కూడా విక్రయించడం జరుగుతుంది. సంపంగి నాచురల్ ద టెస్ట్ ఆఫ్ భారత్ అనే కాన్సెప్ట్ తో ముందుకువస్తున్నమని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ ఆర్గానిక్ పద్ధతి ద్వారా పండించిన పంటలను అందించాలని సూచించారు. మా వద్ద వెజిటేబుల్స్, రైస్, పండ్లు, తేనె, నూనె, సబ్బులు అన్నిరకాల ఫుడ్ ప్రొడక్ట్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 1600 ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో సంపంగి బయో ఫోమ్స్ పండించే పంటలను సంపంగి నాచురల్ అనే రీటైల్ మార్కెట్ లోకి తీసుకువస్తున్నాం అన్నారు. సంపంగి ని రియల్ ఎస్టేట్, ఇన్ఫాస్టక్చర్, బయో ఫమింగ్ లో అధరించినట్లు సంపంగి నాచురల్ ను కూడా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్ సంపంగి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నరేందర్, శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రావిచారి, సంతోష్, మనోజ్, సిబంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓ సోమలింగంకు ఘనంగా సన్మానం

- చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్




చౌడాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 30)ః చౌడాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం నూతన ఎంపిడిఓగా భధ్యతలు స్వీకరించిన సోమలింగంని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..చౌడాపూర్ మండల అభివృద్ధికి సహకరిస్తూ మండల కేంద్రన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రభులు,నవాబుపేట ఎంపిడిఓ జయరాం నాయక్,కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ,దోమ ఎంపిడిఓ మహేష్ బాబు,సుపరిండెంట్ రమేష్,మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకట చారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఏఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రేపు కెటిఆర్ సభను విజయవంతం చెయ్యాలి

- దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః కుల్కచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో డా? బి. ఆర్. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవనీకి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సారద్యంలో జరిగే కార్యక్రమనీకి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వస్తున్నారని దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11:30 నిముషాలకు విగ్రహా ఆవిష్కరణ, సభను దోమ మండలంలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిలిపారు.

# ఉరి వేసుకుని మహిళా మృతి



శవ పంచానామా నిర్వహిస్తున్న ఎస్ఐ హారిక

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 30)ః శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఉరివేసుకొని మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది.ఎస్ఐ హారిక కథనం మేరకు, శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన భీమిడి నాగిరెడ్డి భార్య భీమిడి పావని (25) ఇద్దరు పిల్లల తల్లిగా ఉన్నారు. గురువారం భర్త పని నిమిత్తం బయటికి వెళ్లగా, ఇంట్లో పావని ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది.ఈ ఘటనపై కుటుంబ సభ్యులు వెంటనే భర్తతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించారు. ప్రాథమిక దర్యాప్తులో ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర వ్యక్తిగత కారణాల కారణంగా ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చెరువులో మృతదేహం లభ్యం

- శామీర్‌పేటలో కలకలం



మృత్యు చెందిన కొంగ బాల్ నరసింహ

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః శామీర్‌పేట్ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం మధ్యాహ్నం వెలుగు చూసింది. అలియాబాద్‌లోని పిస్తా హౌస్ వెనుక ప్రాంతంలోని చెరువులో మగ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతదేహం చేపల వలలో చిక్కుకున్నట్లు గుర్తించారు. మృతుడిని అలియాబాద్‌కు చెందిన కొంగ బాల్ నరసింహ (66)గా గుర్తించారు. బుధవారం చేపల వేటకు వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. చెరువు వద్ద ఆయన బట్టలు కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అభివృద్ధి పనుల భూమి పూజలో పాల్గొన్న అంబేడ్కర్ సంఘం నాయకులు




కొడంగల్, జనవరి 30 (మేజర్ న్యూస్): కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తా విస్తరణలో భాగంగా గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజలో అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు అశోక్, డీవీఎంసీ సభ్యుడు దస్తప్ప, అంబేడ్కర్ వాదులు సోమశేఖర్, దాము, బి.క్రిష్ణంరాజు, జీ.రాము, కే.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

- మేడ్చల్ జిల్లాలో రెండు వారాల పాటు ఇంటింటా ప్రచారం
- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా : రఘునాథ స్వామి




కుష్టు వ్యాధి నిర్మూలనపై మాట్లాడుతున్న డిఎం హెచ్వో డా. రఘునాథ స్వామి




వ్యాధి నిర్మూలన పై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి 30)ః జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్పర్శ 2025 పేర అవగాహన ప్రచారాన్ని చేపట్టింది. ఇందుకు సంభందించి ప్రత్యేక ప్రణాళికను తీసుకుంది. అందులో భాగంగా జిల్లాలో ముందుగా కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి, అనంతరం చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. దానిలో భాగంగా, కుష్ఠ వ్యాధిపై ప్రజల్లో అపోహలను తొల గించేందుకు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని భావిస్తోంది.

**ఉప్పల్ నుంచి ప్రారంభం:**

ఈ ప్రచార కార్యక్రమాన్ని గురువారం ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా : రఘునాథ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డా; శ్రీదేవి (జిల్లా ప్రోగ్రాం అధికారి - ఎయిడ్స్ అండ్ కుష్టు, జాతీయ వెక్టర్-జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం), డా: సత్యవతి (డిప్యూటీ డిఎం-హెచ్వో, మల్కాజ్‌గిరి డివిజన్) ఇతర వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




లెప్రసి రోగికు సన్మానం చేస్తూ, మనో ధైర్యం కల్పించిన డిఎం హెచ్వో

**ప్రచార విశేషాలు:**

1. ఇంటింటా ప్రచారంలో భాగంగా, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎంలు ఇంటింటా తిరిగి కుష్టు వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరిస్తారు.
2. అంతేకాకుండా ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా తనిఖీలు చేయించుకునే అవకాశాన్ని కల్పిస్తారు.
3. అలాగే, పాఠశాలలు, కాలేజీల్లో అవగాహన సెమినార్లు ఏర్పాటు చేసి, యువతకు అవగాహణ కల్పిస్తారు.
4. అపోహలను తొలగించేందుకు పోస్టర్లు, బ్రోచర్లు వంటి వాటిని పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ : రఘునాథ స్వామి మాట్లాడుతూ, ఈ ప్రచార కార్యక్రమాన్ని జనవరి 30 నుంచి, ఫిబ్రవరి 13 వరకు కొనసాగుస్తామన్నారు. సమిష్టిగా కృషి చేసి, జిల్లాలో లెప్రసీని నిర్మూలించేందుకు కృషి చేయాలని మెడికల్ సిబ్బందికి సూచించారు.

**గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం:** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించారు. డా. రఘునాథ స్వామి మాట్లాడుతూ, సమిష్టిగా కృషి చేసి, మేడ్చల్ జిల్లాను లెప్రసీ రహిత జిల్లాగా మార్చాలి అని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. కుష్టు వ్యాధిని తొందరగా గుర్తించి, తగిన చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాలను నివారించవచ్చని తెలిపారు.

**రోగికి సన్మానంః ప్రతిజ్ఞ కార్యక్రమం:**

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా చికిత్స పొందుతున్న ఒక రోగిని సన్మానించి, కుష్టు వ్యాధిపై అపోహలను తొలగిద్దాం అనే ప్రతిజ్ఞను డా. రఘునాథ స్వామి అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో డా: శోభారాణి, డా: సరస్వతి, డా:మైకేల్, డా: వెంకట్ నరేశ్, ఇతర వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు ఏ.ఎన్.ఎం.లు, ఆశాలు పాల్గొన్నారు.



# మహాత్మా...కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు పూర్తి
- కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ వర్ధంతి సాక్షిగా నిరసన
- గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మహాత్మ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వర్ధంతి సందర్భంగా వినతి పత్రం సమర్పిస్తూ నివాళి అర్పించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు అయిన సందర్భంగా అధిష్టానం రూపొందించిన 420 హామీలు అంటూ ఒక బుక్ లెట్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని మహాత్మా గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించాలని ఈ సందర్భంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని సుధాకర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు చాలా పాపం చేశామని ప్రాయశ్చిత్తం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఎన్నో పథకాలు ప్రకటించి వాటిని అమలు చేయలేకపో యారని విమర్శించారు. లక్ష రూపాయలు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. వితంతువు లకు,వృద్ధులకు ఇతరులకు పింఛన్లు పెంచారా అని నిలదీశారు..? రైతుబంధు ఇప్పటికీ రెండు సార్లు దుమ్మా కొట్టారని వివరించారు.12 వేల జీవనభృతి ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అడిగేందుకు కూడా ఇప్పుడు సిద్ధంగా లేరని ఎన్నికల్లో ఎప్పుడైతే కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తారో అప్పుడే కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.బాధ్యతా యుతమైన ప్రతిపక్షలో ఉండి కాంగ్రెస్ పార్టీని సంక్షేమ పథకాల అమలు కోరుతున్నామని కాంగ్రెస్ పార్టీ మారితే వచ్చేసారి కూడా అధికారం వారికి వస్తుందని ఇందులో తాము స్వార్థం కోరుకోవడం లేదని,ప్రజలకు మాత్రం మంచి జరగాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు.అలా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీకి గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేశారని ఇప్పుడు ఆ గాంధీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని అందుకే వారిచ్చిన 420 హామీలు కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్,పాల నర్సింలు,ఎరుకలి యాదయ్య,చాకలి యాదయ్య, విఠలాపూర్ మాజీ ఉపసర్పంచ్ రమేష్,ఎస్ మాసయ్య ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ శివ కుమార్,కావాలి రాజు,విఠలాపూర్ యువకులు నాని,జగదీశ్,శేఖర్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూరుకు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రాక

- వివిధ ప్రోగ్రాంలల్లో పాల్గొననున్న పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 30)ః తాండూరు పట్టణానికి నేడు శుక్రవారం నాడు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రానున్నారు. ఉదయం పదకొండున్నర గంటలకు ఆయన తమ నివాసానికి చేరుకొనున్నారు. మాజీ ఎమ్మెల్యే గత కొన్ని నెలల నుండి తాండూరు కు రాలేరు సొంత పనులు, వ్యాపారాల నిమిత్తము ఇతర దేశాల్లో ఉండిపోవడం తో చాలా రోజుల తర్వాత తాండూరుకు వస్తున్నారు. దింతో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నేతలు ఖుషి ఖుషిగా ఉన్నారు. రోహిత్ రెడ్డి వివిధ కార్య క్రమాల్లో పాల్గొననున్నారు అనంతరం ఆ పార్టీకి చెందిన నేతలు, తదితరులతో మాట్లాడనున్నారు.

# స్వయం సహాయక సంఘాల సమావేశం

- బ్యాంకింగ్ అవగాహనపై చర్చ



షామిర్ పేట,మేజర్ న్యూస్(జనవరి 30)ః జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) సహకారంతో అలియాబాద్ గ్రామ పంచాయతీలో స్వయం సహాయక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లాల్ సింగ్ నిర్వహించారు. ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య మరియు ఎల్డిఎం సి. శివ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ముప్పై స్వయం సహాయక సంఘాల నుండి 80 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్బీఐ ఏజీఎం, సభ్యులతో సంఘాల నిర్వహణ, అభివృద్ధి, బ్యాంకింగ్ ద్వారా లభించే రుణాలు, ఇతర ఆర్థిక సహాయాలపై చర్చించారు. ఎల్డిఎం సి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, సంఘాల శిక్షణ, బ్యాంక్ ఖాతా నిర్వహణ, పొదుపు ప్రాధాన్యత, క్రమం తప్పని సమావేశాలు, బ్యాంక్ అనుసంధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదనంగా, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, విద్యా రుణాల ప్రాముఖ్యత మరియు సైబర్ నేరాల నుంచి రక్షణ గురించి వివరించారు.ఈ సమావేశం ద్వారా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బ్యాంకింగ్ విధానాలు, వడ్డీ రేట్లు, ఖాతా నిర్వహణ, డిపాజిట్, ఉపసంహరణ, లావాదేవీలపై సభ్యులకు స్పష్టమైన అవగాహన కలిగింది.

# మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలి

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయసాధన కృషి చేయాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకర్ రెడ్డి,తుంకి మల్లేష్, మాజీ సర్పంచ్ మల్లేష్, నాయకులు అబ్బ గౌని భాస్కర్ గౌడ్, నర్సింగరావు, జగదీశ్వర్ గౌడ్ లక్ష్మయ్య, రామిడి శశిధర్ రెడ్డి, ఎండి సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మహిళలు లైంగిక వేదింపులకు గురవుతే..

# ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్




సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జనవరి 30):మహిళలకు లైంగిక వేదింపులకు గురవుతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లైంగిక వేదింపులు, మహిళల హక్కులపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు చట్టాలపై లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా కార్యదర్శి శీతల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లయితే అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీకి తమ సమస్యలపై



రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, సాంఘిక మాధ్యమాల్లో అసభ్య మెసేజ్లు పోస్ట్ చేయడం, వీడియోలు పంపడం, వీడియో కాల్ చేయడం , స్క్రీన్ షాట్ లు పోస్ట్ చేయడం వంటివి కూడా లైంగిక వేధింపుల చట్టం పరిధిలోకి వస్తాయని ఆమె తెలిపారు. ఫిర్యాదులు చేసే క్రమంలో ఆధారాలతో కూడిన విధంగా ఉండాలని అదేవిధంగా అసత్య ఫిర్యాదులు చేయకూడదని ఆమె సూచించారు. ఫిర్యాదు ఆధారంగా సాక్షాలు నిర్ధారణలో నిరూపణ జరిగినట్లయితే దోషిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళలకు సంబంధించిన లైంగిక వేధింపుల చట్టాన్ని తప్పు దోవ పట్టకుండా తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, కలెక్టరేట్ ఏవో ఫరిహీన్,లీగల్ ఎయిడ్ బార్ కౌన్సిల్ సభ్యులు టి.వెంకటేష్, రాము, శ్రీనివాస్, ప్యానెల్ అడ్వకేట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగమే మనం పొందుతున్న స్వతంత్ర ఫలాలు

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- కలెక్టరేట్‌లో ఘణంగా గాంధీజీ వర్ధంతి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 30): మహనీయుల త్యాగమే మనం పొందుతున్న స్వతంత్ర ఫలాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ వివిధ శాఖల సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా



స్వాతంత్ర సాధనకు తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించకోవాలన్నారు. 200 సంవత్సరాలు ఆంగ్లేయులు మన దేశాన్ని పాలించిన క్రమంలో సాయుధ పోరాటంతో పాటు శాంతియుత పోరాటాన్ని జరిపి స్వాతంత్ర్యాన్ని పొందామని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు, మొదటి తుపాకి పట్టిన మంగలి పాండే, కొమరం భీమ్, దొడ్డి కొమరయ్య లాంటి వారు తమ ప్రాణాలు సహితం అర్పించారని అదనపు కలెక్టర్ తెలిపారు. నల్లజాతుల ప్రజల హక్కుల కోసం శాంతియుత పోరాటం చేసిన నెల్సన్ మండేలాను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సానీఘీక సంక్షేమ అభివృద్ధిఅధికారి మల్లేశం,ఎ ఓ ఫర్హీన్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలు అమలుచేసే తెలివి ఈ ప్రభుత్వానికి ప్రసాధించు మహాత్మా

- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః గాంధీ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర సాధన అనంతరం గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పాలనలో ప్రగతి పథంలో నడిచిన తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. కానీ గత ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ కాలం వెళ్ళదీస్తూ ప్రజలను సర్వేల పేరుతో మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా 420 హామీలు అమలుచేసే తెలివి మనసు ఈ ప్రభుత్వానికి ప్రసాధించాలన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాల్, అనంత్ రెడ్డి, రామస్వామి, కృష్ణ రెడ్డి, రాములు, లక్ష్మణ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల నూతన ఎంపీడీఓగా సోమలింగం

- ఎంపీడీఓనీ సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః చౌడాపూర్ మండల కేంద్రనికి నూతన మండల పరిషత్ ఏర్పడిన సందర్భంగా గురువారం ఎంపీడీఓగా సోమలింగం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీడీఓ సోమలింగంను సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మీ పదవి బాధ్యతతో మండల పరిధిలో ఎలాంటి ఆటంకలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మఠం రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పాల నర్సింలు, ఎరుకలి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ శివ కుమార్, ఎస్ మాసయ్య ముదిరాజ్, కావాలి రాజు, చాకలి యాదయ్య, సునీల్, నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు డిప్యూటి తహసీల్దార్

# సిహెచ్.కిషోర్ సస్పెండ్...

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్
- భూ రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు పాల్పడడమే కారణం...!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 30)ఃభూముల రిజిస్ట్రేషన్ లో అక్రమాలకు పాల్పడినందుకు గాను పూడూరు నాయబ్ తహసీల్దార్(డిటి) సిహెచ్.కిషోర్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.... వికారాబాద్ జిల్లా పూడూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్(డిటి)గా పని చేస్తున్న సిహెచ్. కిషోర్ పూడూరు మండలం చన్గోముల్ గ్రామంలోని సర్వేనెంబర్ 496 /పి భూమికి సంబంధించి ధరణిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని,అందువల్ల ఈ కారణంపై తక్షణమే ఆయనను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సస్పెన్షన్‌కాలంలో నాయబ్ తహసిల్దార్ కిషోర్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని ఆయన ఆదేశించారు.

# రైతు భరోసా పథకం దరఖాస్తుకు నేడు చివరి తేదీ...

- ఇంకా దరఖాస్తు చేసుకొని రైతులు నేడు చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 30): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకానికి అర్హత గల రైతులు దరఖాస్తు చేసుకోవడానికి నేడు చివరి తేదీ అని, జిల్లాలో ఇంకెవరైనా రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోకుంటే వెంటనే చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. (వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం - యాసంగి 2024-25) 01.01.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు

**దరఖాస్తు పెట్టుకోవడానికి అవసరమైన పత్రాలు:**

1. పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్
2. ఆధార్ కార్డు జిరాక్స్.
3. బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్.
4. పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం.

ఈ పత్రాలను మీ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వర్తించాలని ఆయన కోరారు.01.01.2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్లో డిజిటల్ సంతకం అయినా రైతులు అర్హులు అని తెలిపారు.గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని ఆయన సూచించారు.

## కృష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః
పరిగి నియోజకవర్గ దోమ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో మండల పరిధిలోని బాసుపల్లి గ్రామంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధికి గల కారణాలు, వ్యాధి వ్యాప్తి, వ్యాధిని గుర్తించే పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది ప్రభు లింగం,కుసుమ కుమారి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.